జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శనివారం | 09 | ఆగస్టు | 2025 | పేజీలు: 11



బీసీ రిజర్వేషన్ల కోసం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో

# అలుపెరుగని పోరాటం




**రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖలు, విద్యాసంస్థల్లో బిసి సెల్‌లను ఏర్పాటు చేయాలి**

**రాజేంద్రనగర్‌లోని పిజెటిఎయూలో బిసి సెల్ ప్రారంభించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి)

బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ ..మిగతా 2లో

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్ర స్థాయిలో

# అప్రమత్తంగా ఉండాలి



**లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలి**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**హిమాయత్ సాగర్ జలాశయం నాలుగు గేట్లను ఎత్తిన సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తనిఖీలు**



రాజేంద్రనగర్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి) భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం గండిపేట మండ లం పరిధిలోని హిమాయ త్ సాగర్ జలాశయాన్ని శుక్రవారం గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రతో కలిసి కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా హిమా యత్ సాగర్ జలాశయం నాలుగు గేట్లను ఎత్తిన కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గేట్లను, చెరువులోని నీటి సామర్థ్యాని పరిశీలించారు. నాలుగు గేట్లను వదిలి దిగువకు నీటిని వదిలినందున పరివా హక ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితిలను ఎప్పటికప్పుడు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సామాజిక ..మిగతా 2లో

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

# పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు08(ప్రజా జ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ...ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ ..మిగతా 2లో

కాంగ్రెస్ ప్రభుత్వంలో చిరు వ్యాపారస్తులు

# బ్రతికే పరిస్థితి లేదు



**మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి అని చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ..మిగతా 2లో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి




మొదటి పేజీ తరువాయి...

కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాల్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్, అడిషనల్ ఎస్పీ మురళీధర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో

# అలుపెరుగని పోరాటం

మొదటి పేజీ తరువాయి...

బీసీ రిజర్వేషన్ల కోసం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటంమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో బిసి సెల్ ను రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం బిసి సెల్ ఆఫీసర్ ఇన్ ఇన్చార్జ్ గా నియమితులైన ప్రొఫెసర్ డాక్టర్ దామోదర రాజుని మంత్రి పొన్నం ప్రభాకర్ లాంచనంగా కుర్చీలో కూర్చుండబెట్టారు .అనంతరం రాజేంద్రనగర్ కళాశాలకి అనుబంధంగా ఉన్న అకడమిక్ బ్లాక్ లోని సెమినార్ హాల్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో సెల్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖలు, విద్యాసంస్థల్లో బిసి సెల్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. బిసి సెల్ ల ఏర్పాటు ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ అలుపెరుగని పోరాటం చేస్తుందని వివరించారు. అందరి ఉజ్వల భవిష్యత్తు కోసం




తాము చేస్తున్న ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కొంతమంది స్వార్థం కోసం ఈ ప్రక్రియను అడ్డుకోవద్దని సూచించారు. ఈ రిజర్వేషన్ వల్ల విద్యార్థులు, ఉద్యోగులకి చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు కొత్త వంగడాలు, పరిజ్ఞానం, సాంకేతికతను అందించడానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం ప్రాధాన్యత అంశమన్నారు. రాష్ట్రమంత్రి వర్గం అంతా వచ్చి విశ్వవిద్యాలయం వేదికగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వ్యవసాయ కళాశాలలు, పరిశోధన స్థానాలకు వెళ్లేందుకు రైతులు, విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్ ల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానన్నారు.

స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ బిసి సెల్ మౌలిక వసతులకి 10 లక్షల రూపాయల తోడ్పాటు అందిస్తారని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఎంతో అనుభవం, పట్టుదల ఉన్న అల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం మంచి అభివృద్ధి పథాన సాగుతుందని దేశ, విదేశాల్లోని అధునాతన విజ్ఞానం రైతులకు చేరువవుతుందని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటైన 60 ఏళ్లకి వైస్ ఛాన్సలర్ గా బిసి వ్యక్తి నియమితులవడం, బిసి సెల్ ఏర్పాటు చేయడం హర్షదాయకం అని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. భారతదేశం విభిన్న వర్గాల, కులాల సమాహారం అని అందరూ అందరి అభివృద్ధికి కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ బిసి సెల్ ఏర్పాటు వల్ల విశ్వవిద్యాలయంలోని బిసి ఉద్యోగులు, విద్యార్థులకు మేలు జరుగుతు ందని నిరంజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో చిరు వ్యాపారస్తులు బ్రతికే పరిస్థితి లేదు



మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ స్థాయి బాధ్యతలను కేటాయించి బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సారధ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము నేడు నిరుపేదలు బ్రతికే పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా చిరు వ్యాపారస్తుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారాలు కూడా దెబ్బతినడం.. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేస్తూ అభివృద్ధిని కేసీఆర్ ఏ విధంగా చేసి చూపించారో ఆ నాటి పరిపాలన గుర్తుకు తేవాలని, ప్రజలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి వేసారి పోయారని తిరిగి మళ్లీ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, పగడాల శిరీష బాబురావు,

మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు,

తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి



మొదటి పేజీ తరువాయి...

మాధ్యమాలలో అవగాహన కల్పించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని, అక్కడ అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురువారం రాత్రి శేరిలింగంపల్లి, షాద్ నగర్, మరికొన్ని ప్రాంతాల్లో 7 నుంచి 10 సెంటి మీటర్ల వర్షపాతం నమోదు అయినందున, దీనిపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, జిల్లా మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున జిల్లా యంత్రాంగం కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉన్నదని ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# 420 హామీలు అమలు చేసేది ఎన్నడూ...?

**ప్రజా పాలనా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం...?**

**- కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఎక్కడ...?**

**- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.**





**ధారూర్ ఆగస్ట్ 08(ప్రజా జ్యోతి )** జిల్లా పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మండలంలోని నాగసమందర్ గ్రామంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయ దం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కే,వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఆరు గారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,420 హామీలు అమలు చేసేది ఎన్నడూప్రజా పాలనా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఎక్కడ. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారుని

గత ప్రభుత్వంలో ఇచ్చే రైతుబంధు రెండుసార్లు ఎగ్గొట్టడంజరిగిందని,ఎకరాకు 7500 చొప్పున సంవత్సరానికి పదిహేను వేలు ఇస్తామని మోసం చేసి ఇటీవల ఎలక్షన్ ఉన్నందున ఎకరాకు 6000 చొప్పున మాత్రమే ఇవ్వడం జరిగిందని,మహిళలకు ఇవ్వాల్సిన 2500 హామీ , విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కూటీలు,విద్యా భరోసా కార్డు,తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు నగదు,విద్యుత్ వ్యవస్థ కరెంటు సక్రమంగాఇవ్వకపోవడం,మిషన్ భగీరథ నీళ్లు కూడా సక్రమంగా సరఫరా లేకపోవడం ,గ్రామాలలో పరిపాలన భ్రష్టు పట్టించి చెత్త తీయకపోవడం హరితహారం చేపట్టకపోవడం గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేయడం అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో పార్టీ నాయకులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రాములు,మాజీ వైస్ చైర్మన్ అంజయ్య,మాజీకో ఆప్షన్ఆఫీస్,ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,మాజీ సర్పంచ్ చెంద్రయ్య,మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు తంగేడి పల్లి రమేష్. మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు విజయ్. పార్టి అధ్యక్షులు రుమ్మ వెంకటేశం. వడ్డే ఎల్లప్ప. తంగేడిపల్లి లక్ష్మప్ప. ధాం. శివ కుమార్. కనేంగారి అనంతయ్య. తంగేడిపల్లి రాములు . మహ్మద్ అబ్దుల్ ఖాదర్. కొండంపల్లి వీరన్న. వగ్గని అంజిలప్ప. జంగం దశ రథం,బేగరి బాలు. తంగేడిపల్లి కృష్ణ. ధమగాల్ల రాజు. దమగల్ల ప్రవీణ్ కుమార్. హరిజన్ ఆనందం. కుమ్మరి సిద్దప్ప. బిఆర్ఎస్ పార్టి నాయకులు పార్టి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

**మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రుద్రారం వెంకట్ ముదిరాజ్,**



**ధారూర్ ఆగస్ట్ 08(ప్రజా జ్యోతి)** మండల కేంద్రలలో పండుగ సాయన్న జయంతిని జరపాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపు మేరకు ధారూర్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ నాటి నిజాం సర్కారు పై ఎదిరించి పోరాడిన వ్యక్తి తెలంగాణ బందుకు గా పిల్వబడిన వ్యక్తి పండుగ సాయన్న దొరలా భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమం ఉవ్వెత్తున చేసి పేదవారికి పెండ్లీలు చేసిన వ్యక్తి పండుగ సాయన్న,కావున ఆగస్ట్ 8న ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పండుగల సాయన్న చిత్రపటాన్ని పెట్టి జయంతిని జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా హైదరాబాద్ లో ట్యాంకు బండిపై పెద్ద ఎత్తున పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్ ముదిరాజ్, బోయిని అంజయ్య ముదిరాజ్, స్టేషన్ మాజీ సర్పంచ్ తిరుపతయ్య ముదిరాజ్, ధారూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామా లక్ష్మీనారా యణ ముదిరాజ్,అన్ని గ్రామాల ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే**



**షాద్‌నగర్,ఆగస్టు 08(ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సూచించారు. శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రాన్స్ ఫార్మర్ల, పోల్స్,వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యామ్నాయంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్‌లను అందు బాటులో ఉంచుకోవాలి తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందు బాటులో ఉండి సమస్య పరిష్కరించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ,ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ ఆగస్టు 08 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని గుండాల్ గ్రామస్తులైన మాలా దారా సువర్ణ కు గండాల్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి రామచంద్రారెడ్డి వికారాబాద్ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో 18 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు దోమ దస్తయ్య,మాల శ్రీను,గుడిసె అంజలయ్య,ఈడిగి మల్లేష్ గౌడ్, కర్రె కాశప్ప,కోతి శ్రీను,దస్తయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**దోమ ఆగస్టు 08 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని గుండాల్ మాజీ ఎంపిటీసి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాఘవేందర్ రెడ్డి,పిఏసియస్ చైర్మన్ యాదవ రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్




**అధికార ప్రతినిధి, ఆగస్టు 8(ప్రజా జ్యోతి):** డి ఆర్ వో గా మంగీలాల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగీలాల్ వరంగల్ హనుమకొండ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆయన వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు.

## కరెంట్ షాక్‌తో యువరైతు మృతి



యాలాల్ ఆగస్టు 8 ప్రజాజ్యోతి కరెంట్ షాక్ తో యువరైతు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలం ముద్దాయి పేట గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన పాలేపల్లి రమేష్ (38) తన పది గుంటల వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టాల్సిన ఉద్దేశంతో పొలానికి వెళ్లి సర్వీస్ వైరు కింద పడి ఉండడం గమనించి దానిని సరిచేసే క్రమంలో కరెంట్ షాక్ గురై మరణించాడు. యువ రైతులు ముద్దాయి పేట గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రమేష్ మృతితో అతడి భార్య గౌరమ్మ,, కొడుకు ప్రదీప్, కుమార్తె శ్రీజ అనాధలయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సీనియర్ పాత్రికేయులు ఎండీ ఆలం కన్నుమూత

**భౌతిక కాయానికి నివాళులర్పించిన పాత్రికేయులు, ప్రముఖులు**



పరిగి, ఆగష్టు 08 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎండీ ఆలం (70)శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాదకర వార్త తెలుసుకున్న పరిగి నియోజకవర్గం తో పాటు వికారాబాద్ జిల్లా కు చెందిన పాత్రికేయులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు హెచ్ యం టీవి రిపోర్టర్ వాజిద్ ని పరామర్శించి వారి కుటుంబానికి మనోబలాన్ని అందించారు. యండి ఆలం మృతి తీరని లోటు అని అన్నారు. సీనియర్ పాత్రికేయులు యుండి ఆలం గత ముప్పై సంవత్సరాలుగా సియాసత్ ఉర్దూ దినపత్రికలో పాత్రికేయ వృత్తిని నిర్వహించారు. ప్రజా సమస్యలపై ఆధికారుల తోపాటు ప్రజా ప్రతినిధులకు తన కథనాలతో చలనం తెచ్చారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పత్రిక కథనాలతో ఉద్యమకారులకు చైతన్య పరిచారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంగా

# గాజు పెంకుతోనే కుట్లు

**మహేశ్వరం ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనం**


**నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

**తక్షణమే డి ఎం హెచ్ ఓ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలి**

**బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్**






మహేశ్వరం, ఆగస్టు 08,(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం నందిగామ రవి వర్మ అనే బాలుడు 27 తారికున సాయంత్రం 4 గంటల సమయానికి ఆడుకుంటున్న సమయంలో గాజు పెంకు కూచుకుంది.



దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళాగా ఆ రోజు డ్యూటీ లో డాక్టరు నిర్లక్ష్యం వల అక్కడే ఉన్న వాచ్మెన్ తో ట్రీట్మెంట్ అందించగా అతను ఆ అబ్బాయికి కుట్లు వేయడంతో గాజు పెనూకు లోపలే ఉండిపోయింది. గాయం అయిన కాలు వాపు రావడంతో భయంతో ఒక రెండు రోజులు గడిచిన అనంతరం మరల హాస్పిటల్కి తరలించగా మాత్రలు రాసి పంపించారు. తగుతుంది అని మరల మూడు సార్లు వచ్చిన అదే పద్ధతిలో వచ్చిన బాలుడిని పంపించారు. ఏంది అన్ని కాలు వాపు వస్తుంది అని చూసి నైటింగేల్ ప్రైవేట్ ఆసుపత్రిలో స్కానింగ్ తీపియగా గాజు పెంకు ఉందిని చెప్పారు. ఈ రోజు సాయంత్రం అతనికి సర్జరీ చేసి గాజు పెంకు బయటకు తీసారూ పేద ప్రజలు డబ్బులు పేటి ప్రైవేట్ ఆసుపత్రి వెళ్లలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డాక్టర్లు ఇలా నిర్లక్ష్యం చేస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలని బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ అన్నారు. బాలుడిని ట్రీట్మెంట్ చేసిన డాక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ యజమాన్యని ప్రభుత్వ అధికారులను భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ కోరారు.

## ఘనంగా ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



కొడంగల్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి న్యూస్ : కోడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు కోడంగల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కోడంగల్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ లు మాట్లాడుతూ . కోడంగల్ నియోజకవర్గంలో తిరుపతి రెడ్డి సేవలు మరువలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడన్నారు, ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే నాయకుడని కొనియాడారు, నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు, వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి కల్పించాలని, రాబోవు రోజుల్లో రాజకీయంగా అనేకమైన ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి. కొడంగల్ పట్టణ అధ్యక్షులు నయుం. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. పట్టణ కార్యదర్శి రాము. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కృష్ణంరాజు. రుద్రారం సంజీవ్. వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్ ఆగష్టు 8(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారిని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన

**ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించిన**

**మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి యాదిశ్**

మహేశ్వరం, ఆగస్టు 08,(ప్రజా జ్యోతి) మహేశ్వరం బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి యాదిశ్ ఆధ్వర్యంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని





నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అంత్యోదయ లక్ష్యంతో సద్వినియోగం చేసుకోవాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి ఇంటి ఇంటి కి వెళ్లి ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల ఎన్నిక ల కన్వీనర్ అనం



తయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యనాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందీశ్వర్ , బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి పూజ



బషీరాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి వరాలిచ్చే మహాలక్ష్మి మమ్మల్ని చల్లగా చూసి వరాలు ఇవ్వమని వేడుకుంటూ మహిళలు పూజలు చేశారు. అమ్మ అనుగ్రహంతో ప్రతి ఇంట సిరి సంపదలు చేకూర్తాయని నిర్వహించే వరలక్ష్మీ వ్రత పూజలు బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన పట్లోళ్ల అనిత శ్రీనివాస్ రెడ్డి నివాసం నందు శుక్రవారం రోజు వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపల్లిలో నర్సరీని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్డిఏ శ్రీనివాస్



పరిగి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :పరిగి మండలంలోని రంగంపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి తోపాటు డిఆర్డిఏ ఏ శ్రీనివాస్ నర్సరీని సందర్శించారు. నర్సరీ లో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి నర్సరీ రిజిస్టర్లను తనిఖీ చేసి పక్కనే ఉన్న శ్మశాన వాటికలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం హార్టికల్చర్ ప్లాంటేషన్ ని సందర్శించి రైతుతో మాట్లాడతారు. గ్రామ పంచాయతీలో 7 రిజిస్టర్లను తనిఖీ చేశారు. వారితో పాటు ఎంపీడిఓ యంఏ కరీం, ఈసి ఇలియాస్, టిఏ సుశీల్ కుమార్, గిరిధర్ రెడ్డి, పి ఎస్ రామచంద్రయ్య గౌడ్ అలాగే ఎఫ్ఏ ఎల్లప్ప, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెబీ ఆధ్వర్యంలో 'మెగా రిసా' అవగాహన సెమినార్

హైదరాబాద్, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్య, అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్(ఎన్ఎస్ డిఎల్) (లీడ్ ఎంఐఐ) భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) శుక్రవారం విశాఖపట్నంలో 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైన భవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా రిసా(రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్) ను విజయవంతంగా నిర్వహించింది.

ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్టర్ సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రామ్ మోహన్ రావు, సెబీ చీఫ్ జనరల్ మేనేజర్ దీప్తి అగర్వాల్, గౌరవ అతిథిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎంఎన్.హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్ పాల్గొన్నారు. 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు.

ఇందులో 70 శాతం మంది మహిళలు పాల్గొని ప్రసంగించారు.

## ఏబీవీపీ పరిగి నగర నూతన కమిటీ ఎన్నిక



పరిగి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిషత్-పరిగి ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి సంఘటిత విద్యార్థి శక్తిని చాటేలా సంస్థ యొక్క దిశ, కార్యచరణ అలాగే సేవా సిద్ధాంత లపై అవగాహన కల్పించడం గురించి తెలిపారు. నూతన కమిటీ లో పరిగి నగర కార్యదర్శిగా ఎన్. గణేష్ నాయక్, నగర ఉపాధ్యక్షులుగా అఖిల్, సాయి చరణ్, సంయుక్త కార్యదర్శిగా శ్రీధర్, విజయ్, ఆదిత్య, ఎస్ఎఫ్డి కన్వీనర్ గా గోపాల్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా అశోక్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ గా సేవేంద్రనాథ్, నవీన్, సాగర్, హాస్టల్స్ కన్వీనర్ గా కార్తీక్, రఘు, గర్ల్స్ కన్వీనర్ గా తులసి, పల్లవి లను ఎన్నుకోవడం జరిగింది.

## గాజులరామారంలో ప్రజా పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పండుగ సాయన్న జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారు అని గుర్తు చేస్తూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశారన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు ఉద్యమాలలో ఆయన పోరాటం ఒక చరిత్ర అంతేకాకుండా ఆనాడు బహుజనుల ఐక్యత అభివృద్ధికై పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి బహుజన పేద ప్రజల ఆకలిని తీర్చారన్నారు. ఆయన 38 ఏళ్ళ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోవు తరాలకు ఆయన చరిత్రను తెలియజేయాలన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయన విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ , ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్ ,

ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్ , కిష్టయ్య ముది రాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముది రాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆనందాల హరివిల్లు మరపురానిది రాఖీ పౌర్ణమి

**అన్న చెల్లెలు అక్క తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు**



**తాండూర్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి :-** ఆనందాల హరివిల్లుగా విరజిల్లుతూ పుట్టింట్లో పండగను తలపించేలా జరుపుకునే ఈ రాఖీ పౌర్ణమి మరపురాని ఘటంగా నిలుస్తుంది. పేద ధనిక అంటూ బేధం లేకుండా పుట్టింటికి చేరుకున్న ఆడపడుచులకు సంతోషాన్ని నింపే విదంగా అన్న, చెల్లెలు అక్క, తమ్ముడిలా మధ్య ఉన్న ప్రేమానురాగాలు పంచుకోవడానికి ఇదే వేదిక అవుతుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంతోషాల అనుభూతి ఎన్నటికీ తరిగిపోనిదిగా కనిపిస్తుంది. రాఖీ పౌర్ణమి వచ్చిందంటే దుకాణాలలో బంగారు వర్ణముల మెరిసే రాఖీలు దర్శనమిస్తాయి. ఎంతో దూరాన ఉన్న అన్న చెల్లెలు అక్క తమ్ముడు ఒకే చోటుకి చేరుకునె శుభ దినమని చెప్పక తప్పదు. ఏ ఇంట్లో చూసినా మిఠాయిలు కొత్త వస్త్రాలతో ఆడ పడుచులు దర్శనమిస్తుంటారు. ఎడాదికి ఒకసారి వచ్చే ఈ రాఖీ పండుగలో ఎంతో ఆదరణ కనిపిస్తుంది. కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఈ రాఖీ పండుగ ఎప్పటికీ మర్చిపోనిదిగా ఉంటుందని ఆశిస్తు అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు



**బషీరాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** పవిత్ర శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకొని బషీరాబాద్ మండల కేంద్రంలో దివ్య శేఖర్ గౌడ్ నివాసం నందు శుక్రవారం రోజు ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు, సాంప్రదాయ రీతిలో మహిళలు అమ్మవారికి ఇష్టమైన పండ్లు పువ్వులు, పిండి వంటకాలుపెట్టి, కుటుంబ సభ్యులను బంధుమిత్రులను ఆయురారోగ్యాలతో చల్లంగా చూడమ్మా అని మొక్కుకున్నారు .ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన పేద ప్రజలను

# ప్రభుత్వం ఆదుకోవాలి

**వరద బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది**

**బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**

**మణికొండ మున్సిపాలిటీలో భారీ వర్షానికి నీటమునిగిన కాలనీలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి కార్తీక్ రెడ్డి పర్యటన**

**వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలతో నష్టపోయిన పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని రాజేంద్రనగర్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన కాలనీలో శు క్రవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షు డు సీతారాం దూళిపాక, నాయకులతో కలిసి పర్యటించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనం తరం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల ఇండ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పో యారని ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించాలన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పుడు భారీ వర్షం వచ్చి నీట మునిగిన ప్రాంతాల కుటుంబాలకు పదివేల రూపా యలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా ఉంటారు అన్నారు. పురాతన శివాలయానికి చెందిన ప్రహరీ గోడ పడిపోవడం వల్ల పక్కనే ఉన్న నాలుగు ఇండ్లు కూలిపోవడం చాలా బాధాకరమని, అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించాలన్నారు. అల్కాపూర్ కాలనీలో ప్రతి రహదారి పక్కన నీటి పార్కులను, వాటర్ డ్రైన్ కాలువ కట్టడం కొన్ని చోట్ల కబ్జాకు గురై కావడం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున వరద నీరు అంతా ఇళ్లలోకి చేరుతుందన్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా, స్టేట్ బ్యాంక్ పాటించకుండా నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. సైడ్ డ్రైన్లు, ఫుట్ పాత్ లు కబ్జాకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమ ంలో మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.







## తారానగర్ తుల్జా భవాని అమ్మవారికి పత్తి వస్త్రములతో అలంకరణ

**శ్రావణ 2వ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ పూజారి ప్రణీత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారా నగర్ లో శ్రావణ మాస రెండవ శుక్రవారం సందర్భంగా లింగంపల్లి తారానగర్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవానీ అమ్మవారికి 3,00,000 పైన పత్తి వస్త్రం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం జరిగింది.కట్టెపొంగలి ప్రసాద వితరణ దాత నూకల కైలాస్ గుప్త, కుటుంభసభ్యులు పద్మావతి జువెలరీ వారు. పూర్ణిమ కు ఆ మాసానికి సంభందించిన హవనం తప్పక ఉంటుంది.ప్రతి మంగళవారం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు

ఈ ఆలయంలో, మాడుగుల ప్రణీత్ కుమార్ శర్మ గారి అధ్వర్యంలో, లలిత సహస్ర నామ స్తోత్రం, ఖడ్గమాలా స్తోత్రం సామూహిక పారాయణం జరుగుతుంది.అమ్మవారికి ఇలాంటి ముఖ్యమైన పండుగల సమయంలో అమ్మవారి సేవకు ఈ మహిళా భక్తులు ఎంతో తోట్పడుతున్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులందరికీ శ్రీ తుల్జా భవానీ మాత ఆశీస్సులు అందరిపై ఉంటుంది.



# స్వచ్ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**3వ డివిజన్ శాంతినగర్ పేస్**

**2 కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**




**రాజేంద్రనగర్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ డివిజన్ శాంతినగర్ పెస్ -2 కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బా లలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాల న్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# బీసీ సేనలో అందరూ ఉన్నత పదవులు పొందాలి

**బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ**

**బిసి సేన బోడంపహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఎన్నిక అయినా వెంకటేష్**



**షాబాద్ ఆగష్టు 8(ప్రజాజ్యోతి)** బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధిం చాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో బీసీసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

అనంతరం బీసీసేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా వెంకటేష్ , ఉపాధ్యక్షుడిగా లింగం ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చాకలి శ్రీనివాస్, కారదర్శి. కారు మహేష్ ., కోశాధికారిగా హరీష్ గౌడ్ కార్యదర్శి మంగళి లక్ష్మణ్ కో ఎనుకున్నారు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భం గా జాతీయ అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. ఆధిపత్య పోరుతోనే బీసీలు అన్ని రంగాల్లో వెనుక వెంకటేష్కి నియామ కపత్రం అందజేస్తున్న బర్క కృష్ణ తదితరులు బడుతున్నారని చెప్పారు. అందుకే బీసీలకు అం డగా ఆర్.కష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి బీసీలను బలోపేతం చేస్తున్నామన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో , మండల అధ్యక్షులు దయాకరాచారి, యూత్ అధ్యక్షుడు అజయ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు చౌకట్ నిలబెట్టిన బి బ్లాక్ అధ్యక్షులు



**ఘట్ కేసర్ జులై 8(ప్రజా జ్యోతి )** తెలంగాణా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ప్రతిష్టత్మాకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఘట్కేసర్ మున్సిఫల్ పరిధిలో ని ఘన పురం, లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ గుంటి నాగమణి కి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి చౌకట్ నిలబెట్టారు,కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటి సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, నర్సింహా అనిత సురేష్ హేమలత కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# లయోలా మోడల్ స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తారమాతి పేట్ లయోలా మోడల్ స్కూల్లో శుక్రవారం ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. అన్నయ్యగా నువ్వు నాకు రక్ష నీకు దేవుడి రక్ష అంటూ స్లొగన్స్ ఇచ్చారు. చిన్నారులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘట్ కేసర్ సి ఐ కి సన్మానం



**ఘట్ కేసర్ జులై 8 (ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ సి, ఐ, బాల స్వామి ని బి ఆర్ ఎస్ నాయకులు రొడ్డ యాదగిరి శాలువాతో సన్మానించారు, కార్యక్రమం లో మన్నె నర్సింలు బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## చిలుకూరు ప్రాంగణంలో ఉచిత శిక్షణ కార్ డ్రైవింగ్, బైక్ మెకానిక్, సెల్ ఫోన్ రిపేరింగ్,

**మొయినాబాద్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు భారతీయ స్టేట్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణా తరగతులు ప్రారంభించానున్నామని ఆ సంస్థ సంచాలకులు యండి అలీ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణాకాలంలో అభ్యర్థులకు ఉచిత హాస్టల్ వసతి కల్పించబడుతుందని అన్నారు. ఈ నెల 11వ తేదీనుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 10.08.2025 లోపు చిలుకూరు ఎస్.బి.ఐ సంస్థ కార్యాలయంలో కానీ, 8500 165190, 7981951167 ఫోన్ నంబర్ల ద్వారా గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయోపరిమితి 19 సంవత్సరాల నుంచి 45సంవత్సరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. కార్ డ్రైవింగ్, హౌస్ వైరింగ్, టైలరింగ్, మోటార్ వైండింగ్, మొబైల్ రిపేరింగ్ తదితర స్వయం ఉపాధి రంగాలలో 30 రోజులపాటు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని సంస్థ సంచాలకులు యండి అలీఖాన్ తెలిపారు,

## వరలక్ష్మి వ్రతాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు

**వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు**



**జూబ్లీహిల్స్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** మహిళలు పరమ పవిత్రంగా భావించే శ్రావణ మాసం శుక్రవారం రోజున అత్యంత వైభవంగా వరలక్ష్మీ వ్రతాలను జరుపుకొన్నారు. ప్రతిఇంట్లో మహిళలు ఆకు వక్కలు, పండ్లు ఒక రికొకరు వాయినాలుగా ఇచ్చుకున్నారు. ఇళ్లలో మహిళలు వరలక్ష్మీ అమ్మవార్లను అందంగా తయారు చేసి 9 రకాల వంటలు తయారు చేసి ప్రసాదంగా పెట్టి వేద మంత్రాలతో పూజలు చేశారు. బంగారు ఆభరణాలు, వెండి పాత్రలు, కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించి వ్రతా లను జరుపుకొన్నారు. వ్రతాలకు వచ్చిన మహిళలకు పసుసు కుంకమ, పండ్లు పువ్వులు వాయి నాలుగా ఇచ్చారు. శుక్రవారం నాడు నగరంలోని గ్రావిటీ- యాడ్ ఫిల్మ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ పుజాలు నిర్వహించారు.

# లోతట్టు ప్రాంతాలపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి అధికారులు లోతట్టి ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు వర్షాల బారి నుండి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీ లలో వరద నీరు వచ్చి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ మొదలగు కాలనీలలో పర్యటించి జిహెచ్ఎంసి సిబ్బందితో వరద నీరును తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు, మాన్‌సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్పొరేటర్ కాలనీ లలో పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారో లేదో అని మహిళలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో గృహిణులు వండిన అన్నం నాణ్యతను కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఖాజా, ఖలీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**అరిథ్మియా, హార్ట్ ఫెయిల్యూర్ కేర్ కోసం మొట్ట మొదటి ప్రత్యేక కేంద్రం**




**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** హృదయ సంబంధిత అరిత్మియాలు, అడ్వాన్స్‌డ్ హార్ట్ ఫెయిల్యూర్ సమస్యల గుర్తింపు, చికిత్స కోసం కేర్ హాస్పిటల్స్ లో 'అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్'ను శుక్రవారం ప్రారంభించారు. కార్డియాక్ ఎలక్ట్రో ఫిజియాలజీ క్లినికల్ డైరెక్టర్ ప్రఖ్యాత డా.రామకృష్ణ ఎస్వీకే ఈ క్లినిక్‌కు నాయకత్వం వహించనున్నారు. ప్రముఖ వైద్యుల సమక్షంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ రామకృష్ణ ఎస్వీకే లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక క్లినిక్ హైదరాబాద్‌లో గుండె సంరక్షణలో ఒక పెద్ద పురోగతి అన్నారు. ఇది ఏట్రియల్ ఫైబ్రిలేషన్, బ్రాడీకార్డియా, టాచీకార్డియా వంటి లయ సమస్యలతో బాధ పడుతున్నవారికి, అలాగే ఆకస్మిక గుండె మరణం ప్రమాదం ఉన్న రోగులకు ప్రయోజనం చేకూర్చడానికి రూపొందించ బడిందన్నారు. ముఖ్యంగా గుండెపోటు, గుండె వైఫల్యం, వాల్వ్ లోపాలు, జన్యుపరమైన అరిథ్మియా సింద్రోమ్‌ల చరిత్ర ఉన్న రోగులకోసమే ఈ క్లినిక్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎక్కడైనా ఇబ్బంది ఉంటే నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 9121531904 ని సంప్రదించాలి**

**నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి**




**రాజేంద్రనగర్, ఆగష్టు 08 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ ప్రజలు రాగల రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రాకుండా ఉండాలన్నారు. వాహనాల మీద వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని చెట్ల కింద వాహనాలను నిలపకూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు ఇతర విద్యుత్ పరికరాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లొద్దని హెచ్చరించారు.ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఎవరికైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టోల్ ఫ్రీ నెంబర్ 9121531904 నెంబర్ను సంప్రదించాలని అన్నారు..

## సమస్య నెలకొన్న ప్రాంతాలలో జిహెచ్ఎంసి అధికారులు

# ప్రత్యేక చొరవ తీసుకోవాలి

### హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి)** :వర్షాకాలం సందర్భంగా కాలనీలలో ఏ చిన్న సమస్య వచ్చిన జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నా రు. డివిజన్ పరిధిలోని ఏ ఎస్ రాజు నగర్ కాలనీ లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భారీ వృక్షం నేలకొరిగిందని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కు తెలిసిన వెంటనే తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారితో క్రేన్ తెప్పించి దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాటా డుతూ పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరి స్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్మెన్ కాలి, కాలనీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉంటాం.



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 8(ప్రజాజ్యోతి)** నిరుపేదల వైద్య సేవలకు సహకారం అందిస్తామని సికింద్రా బాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు.సికింద్రాబాద్ లోని మాణికేశ్వరి నగర్ కు చెందిన కోడాది పర్నిక,ఎసిఎస్ నగర్ కు చెందిన కె సుధాకర్ లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న ఆయన వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)నుండి లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ఓసి) పత్రాలను సితాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తు న్నామని అన్నారు.ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రాజ సుందర్,పరికిబండ మాజీ సర్పంచ్ అర్జున్,మనోహరాబాద్ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్,శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## 42 శాంతం రిజర్వేషన్ బీసీలకు చెందాలి మైనారిటీలకు కేటాయిస్తే సహించేది లేదు

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్ :ఆగస్టు 08 (ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ బిసి కు చెందవలసిన 42% రిజర్వేషన్ పూర్తిగా బిసిలకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. మతపరమైన 10 శాతం ముస్లింలకు కేటాయిస్తం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని పూర్తిగా వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ బీసీ లకు జరుగుతున్న అన్యాయాన్ని సమాజానికి తెలియటట్టు ఉద్యమిస్తుంది 42 శాతం రిజర్వేషన్ ఏదైతే ఉందో దానికి పూర్తిగా బిసి లాకు చిందేలా చేస్తే భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతును ఇస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రతి ఒక్క బీసీ బిడ్డ పసిగడుతున్నారు కచ్చితంగా వీళ్ళకు చెంపపెట్టు త్వరలోనే లభిస్తుంది. ఇప్పటికే బీసీలను మోసం చేసి దొంగ హామీలు ఇచ్చి పబ్బం కడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల హెూదాలో కొనసాగుతున్న వారిలో బిసి మంత్రులు ఎంత మంది ఉన్నారు. ఒక్కసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించుకోవాలి. బీసీలను మోసం చేయాలని ఆలోచనతో ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్ 10% శాతం కల్పించడమేం టిది దీంట్లో ఈ దొంగ హామీలు మానుకుంటే బాగుంటుంది పూర్తిగా 42% బీసీలకే చెందేలాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుంది. రంగారెడ్డి జిల్లా ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్ తెలిపారు,

## రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ను గెలిపిస్తాం



**ఘట్ కేసర్ జులై 8(ప్రజా జ్యోతి)** రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని బి ఆర్ ఎస్ ఉద్యమ నాయకులు రొడ్డ యాదగిరి తెలిపారు, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి నడుస్తున్న రైల్ రోఖో కార్యక్రమా లతో పాటు ధర్నాలు, రాస్తా రోఖోలు చేశామని, స్వగ్రామమైన ఘట్ కేసరి నుండి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర చేశామన్నారు,పార్టీ లో తమ పనులను గుర్తించి మాజీ ముఖ్య మంత్రి కే, సి ఆర్, హరీష్ రావు లు చైతన్య రథం ఇంచార్జి గా బాధ్యతలు అప్పగించారన్నారు, విచిత్ర మెంటంటే ఆయన భార్య అనారోగ్యం తో మరణించగా ఇద్దరు పిల్లల పెళ్లిళ్లు చేసి తాను మళ్ళీ పెళ్లి చేసుకున్నాడు, రా బోయే ఎన్నికల్లో మళ్ళీ కే సి ఆర్ ను గెలిపించుకుంటమని, తెలంగాణా లో అభివృద్ధి పనులు జరగాలంటే మళ్ళీ కే సి ఆర్ రావాల్సిందే నన్నారు,

## మహనీయుల చరిత్ర భావితరానికి అందిద్దాం

### బాకారంలో ఘనంగా తెలంగాణ రాబిట్ హుడ్ పండుగల సాయన్న జయంతి వేడుకలు



**మొయినాబాద్: ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** మహనీయుల చరిత్ర భావితరాలకు అందించేందుకు కృషి చేద్దామని ముడిమల శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు,రాబిన్ హుడ్ శ్రీ పండుగ సాయ న్న జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల్ బాకారం జాగిర్ గ్రామంలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని వెంకట్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల విభాగం చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మొయినాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం కార్యదర్శిలు యాతం రమేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు బంతి నరహరి ముదిరాజ్, మరియు నాయకులు బిక్షపతి గౌడ్, శాతం సురేందర్ ముదిరాజ్, కావలి శేఖర్ ముది రాజ్, యాతం నరసింహ ముదిరాజ్, ముడిమాల శేఖర్ ముదిరాజ్, రథం అశోక్ ముదిరాజ్, బంటు కర్ణాకర్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, జితేంద్ర కావాలి మధు ముదిరాజ్ ,కావలి శివ ముదిరాజ్ ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,

# గద్దర్ వర్ధంతికి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి.సూర్య కిరణ్

**హైదరాబాద్, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :**గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి నిర్వహణకు తోడ్పాటు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ లకు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జి.వి.సూర్య కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గద్దర్ ఫౌండేషన్ పిలుపుమేరకు కవితలు, పాటలు పంపిన కవులు రచయితలకు, సభలో స్వచ్ఛందంగా పాల్గొన్న గద్దర్ అభిమానులు, ఆత్మీయులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, ప్రజా ప్రతినిధులు, అదేవిధంగా రాష్ట్రంలో అనేకచోట్ల గద్దర్ ద్వితీయ వర్ధంతి సంస్మరణ సమావేశాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# హయత్‌నగర్‌లో భారీగా ట్రాఫిక్ జాం

### ఇబ్బందులు పడ్డ వాహనదారులు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)**విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో సుమారు రెండు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రాఖీ పౌర్ణమి పండుగ వేళ మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు సొంతుళ్లకు వెళుతుండడం ,మరోవైపు వరుసగా మూడు రోజులు శుక్ర, శని, ఆది వారాలు వరలక్ష్మీ వ్రతం,రాఖీ పౌర్ణమి, ఆదివారం ప్రభుత్వ సెలవులు రావడంతో ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థుల తల్లిదండ్రులు తమ స్వగ్రామాలకు వెళుతున్నారు. దీంతో హయత్ నగర్ లో సాయంత్రం నుండి ట్రాఫిక్ స్తంభించింది.హయత్ నగర్ లోని శ్రీనివాస హాస్పిటల్ ఎదురుగా బాబాయ్ హోటల్ ప్రక్కన రోడ్డు మీదనే సూచిక బోర్డులు పెట్టడం జరిగిందని వీటిని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చొరవ చూపాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వయంబు శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి దేవస్థానం

### మూలవిరాట్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము 25 సంవత్సరాల రజితోత్సవం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):**శ్రీ జయ దుర్గ మైసమ్మ దేవస్థానము హైదర్ నగర్ గ్రామంలో మెయిన్ రోడ్డు పిల్లర్ నెంబర్ 668 కూకట్ పల్లి మండల్ మేడ్చల్ జిల్లా ఈనెల తేదీ:13-8-25 నుంచి తేదీ :15-8-25 శుక్రవారం వరకు గల పలు కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ పురోహితులు చందుస్వామి,నవీన్ స్వాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.13న ఉదయం 3-30 గంటలకు సుప్రభాత సేవ, మేలుకొలుపు 4 గంటలకు అమ్మ వారికి విశేష ఫల పంచా మృత సహిత అభిషేకం,అనంతరం హారతి ఉదయం 7 గంటల 45 నిమిషాలకు అలంకరణ నివేదన,హారతి దర్శనం,8-30 న్నర గంటలకు గణేష్ అంబిక ఆరాధన శివశక్తి పుణ్యాహవచనం, రుత్విక్ వర్ణం ఆలయ శుద్ధి పంచగవ్య ప్రాసన నాంది సమారాధన, జగద్గురు పంచచార్య ఆరాధన, నవగ్రహ అష్టదిక్పాలక వాస్తు, మండప షోడశమాతృక ఆరాధన, సర్వతోభద్ర సహిత చతుర్లింగతో మంటప ఆరాధన. 11 గంటలకు పంచలోహ విగ్రహ సంస్కార జలాధివాసం,ధాన్యాధి వాసం,ఫలపుష్క జంభీర శయాది వాసం) అగ్ని ప్రతిష్ట 1 గంటకు తీర్థ ప్రసాద వితరణ .సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీశ్రీ అన్న పూర్ణాంభ సహిత అమృత ఆనందనాథ సరస్వతి గురుదేవుల ఆశీస్సులతో శ్రీ చక్ర సిరిజ్యోతుల పూజ సాముహిక లలిత పారాయణం 7:00 గంటలకు భజన నామ సంకీర్తన రాత్రి 8:30 గంటలకు పవళింపు సేవ,ప్రసాద వితరణ 14న గురువారం రోజు ఉదయం 3:30 గంటలకు సుప్రభాత సేవ 4:00గంటలకు శ్రీ అమ్మవారి ఫల పంచామృత సహిత అష్టాభిషేకం అలంకరణ నిరాజన సేవ దర్శనం.7 గంటలకు ఆవాహిత మండప దేవత ఆరాధనలు. 8 గంటలకు అఖండ రుద్రపారాయణ,శ్రీ లలితా సహస్రనామ,దుర్గా సప్తశతి,శ్రీ సూక్త సహిత సహస్ర 1008 కళాశాభిషేక విశేషా అలంకరణ,నీరాజనం దర్శనం. 10:30 గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి సహిత మండప ఆవాహిత సకల దేవత హెూమం శ్రీశక్తి త్రిమూర్తి హెూమ సహిత విశేష రుద్రహెూమం ఆదివాస హెూమం సుదర్శన హెూమం లఘు పూర్ణాహుతి. 12 గంటలకు సాత్విక అష్టబలి హారతి తీర్థ ప్రసాద వితరణ 6-30 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం (భజన సాంప్రదాయంలో) శ్రీ కవసరి ఆర్ చిదంబరం భాగవత్ బృందం వారిచే

శ్రీ అమ్మవారి సేవ సంకీర్తనం, నీరాజనం, చత్ర చామర పవళింపుసేవ, తదుపరి ప్రసాద వితరణ ఆగస్టు 15వ తేదీ శుక్ర వారం మూడు గంటలకు సుప్రభాత సేన 3:30 గంటలకు శ్రీ అమ్మవారి శ్రావణ శుక్రవారం విశేషాలు,శాకాంబరి అలంకరణ (కూరగాయలతో) 8:00 గంటలకు మహా మంగళ హారతి దర్శనం తీర్థ ప్రసాదం. 8:30 గంటలకు సర్వ దేవత హెూమ సహిత మహా చండీ హెూమం 12 గంటలకు మహా పూర్ణా హుతి-వేద ఆశీర్వచనం, అన్నప్రసాద వితరణ సాయంత్రం 6-30 గంటలకు విశేష వాహనంపై శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి ఊరేగింపు గ్రామోత్సవం జరుగునని ఆలయ పూజారులు తెలిపారు.ఈ కార్యక్రమాలు సరడిగి శ్రీ మహాలక్ష్మి శక్తిపీఠం శ్రీశ్రీశ్రీ అప్పారావు దేవి ముత్య గారి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినట్లు పురోహితులు స్పష్టం చేశారు.15వ తేదీ శుక్రవారం 3 గంటలకు సుప్రభాత సేన 3-30 గంటలకు శ్రీ అమ్మ వారి శ్రావణ శుక్రవారం విశేషాలు,శాకాం బరి అలంకరణ (కూరగాయలతో),8గం టలకు మహా మంగళ హారతి దర్శనం తీర్థ ప్రసాదం. 8:30 గంటలకు సర్వ దేవత హెూమ సహిత మహా చండీ హెూమం 12 గంటలకు మహా పూర్ణా హుతి-వేద ఆశీర్వచనం,అన్న ప్రసాద వితరణ సాయంత్రం 6-30 గంటలకు విశేష వాహనంపై శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి ఊరేగింపు గ్రామోత్సవం జరుగును.ఈ కార్యక్రమాలు సరడి ఈ శ్రీ మహాలక్ష్మి శక్తిపీఠం శ్రీశ్రీశ్రీ అప్పారావు దేవి ముత్య ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు. అలాగే దాతలు లింగైక్య నేతి శ్రీశైలం శాంతమ్మ వారి కుటుంబ సభ్యులు ( శ్రీ భ్రమరాంబ మల్లికార్జున గ్రూప్)ఈ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులను భరించినట్లు ఆలయం కార్య నిర్వహణాధికారి పి.సతీష్ బాబు తెలిపారు.

# బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌పై సెషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, నిర్వాహకులు

### ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్రెస్ట్ ఫీడింగ్ వీక్

### యూనివర్సిటీ- ఆఫ్ హైదరాబాదులో ఇన్ఫర్మేషన్ సెషన్స్

### ప్రత్యేకంగా రూపొందించిన వీడియో సిరీస్



**ఖైరతాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌లో భాగంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సామాజిక చొరవతో ఒక విభిన్నమైన కథను చెబుతోంది. ఈ ప్రయత్నం జీవశాస్త్రానికి అతీతంగా, తల్లిపాలతో తల్లి-బిడ్డల శ్రేయస్సు కోసం సరళమైన కథనాలతో ఈ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ గురించి అవగాహన కల్పిస్తోంది. ఇది తల్లులకు మాత్రమే కాకుండా సమిష్టి బాధ్యత అనే విషయాన్ని ఫెర్నాండెజ్ హాస్పిటల్ హైలైట్ చేస్తుంది. ఈ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌లో భాగంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు వారం రోజుల ప్రచారాన్ని నిర్వహించారు. ట్రైంట్, హెడ్ డాక్టర్ తేజో ప్రతాప్ ఒలేటి మాట్లాడుతూ... సాధారణంగా తల్లి-శిశువు బంధాన్ని సెలబ్రేట్ చేసుకుంటాం., కానీ దానిని నిలబెట్టు-కోవడానికి అందరి భాగస్వామ్యం అవసరమని మర్చిపోతాము అని తెలిపారు. మీరు ఒంటరివారు కాదని చెప్పడానికి మార్గంగా ఈ ప్రచారం నిర్వహిస్తున్నాం. మేము మిమ్మల్ని చూసుకుంటాం, మీతో తోడుగా నిలబడతాము. అందరం కలిసి తల్లిపాలను ప్రోత్సహించడమే కాకుండా, దానిని ప్రారంభించే వ్యవస్థను నిర్మించడానికి మేము కట్టు-బడి ఉన్నామని వారు పేర్కొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 08( ప్రజా జ్యోతి):** ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్లను తప్పని సరిగా నియమించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, వంద శాతం ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే





విధంగా ప్రజలకు చేరే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. 100 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఏవైనా సందేహాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలతో పాటు 4 నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామి రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆలయాన్ని దర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యహవచనం, అభిషేకాలు, హోమాలు, శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి



బొడ్రాయికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణా వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు,



స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

## రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య

## చింతుళ్ళ, ధరన్నగూడలో ఇంటింటికి బిజెపి



**యాచారం, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** చింతుళ్ళ, ధరన్నగూడలో మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో బాగంగా ఇంటింటికి బిజెపి, బూత్ అధ్యక్షులు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో జరిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమలు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే జరిగాయని అన్నారు. ప్రస్తుతం లోకల్ బాడీ లు లేక కేంద్రం నుండి వచ్చే నిధులు నిలిచిపోయి గ్రామాలలో చిన్న చిన్న పనులు నిర్వహణకు కూడా డబ్బులు లేకుండా పోయాయని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి సర్పంచ్ లను, బిజెపి ఎంపీటీసీ జడ్పీటీసీ లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, గోగికర్ రమేష్, జిల్లా కార్యదర్శి దేరంగుల రాజు, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల పెంపకం, పాల ఉత్పత్తులపై అవగాహన

## మహిళ పాడి రైతులకు ధృవపత్రాలు పంపిణీ

**యాచారం, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** పివి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో గున్గల్ లో శాస్త్రీయ పద్ధతిలో పాడి పశువుల పెంపకం, పాల పదార్థాల తయారీపై అధికారులు మహిళా పాడి రైతులకు శిక్షణ, అవగాహన కల్పించారు. డాక్టర్ కొండల్ రెడ్డి, డాక్టర్ రఘునందన్, డాక్టర్ శశికుమార్ ఇతరులు మాట్లాడారు.

శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా ఆధునిక డెయిరీ ఫారాల స్థాపన, పశుపోషణ, షెడ్ నిర్మాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు.




పాల ఉత్పత్తి, పశుపోషణ వంటి కార్యకలాపాల్లో మహిళల పాత్రను కొనియాడుతూ, శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వ పథకాల వినియోగం, వ్యాపార నైపుణ్యాల సాధన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని అన్నారు. ఖోవా, కలాకండ్, పనీర్, చన్నా, రసగుల్లా, రసమలై, బసుందీ, మజ్జిగ, లస్సీ, ఫ్లేవర్డ్ మిల్క్, వే డ్రింక్స్‌వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై సమగ్రంగా వివరించారు. మార్కెటింగ్, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ముగింపులోహోమహిళ పాడి రైతులకు ధృవపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్ గ్రామ కార్యదర్శి సంధ్య, పశు పశు గణన సహాయకులు కృష్ణ, పాడి రైతులు గ్రామస్తులు ఉన్నారు.